జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు - వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP సంపుటి : 1 సంచిక: 103 శనివారం 6 సెప్టెంబరు - 2025 పేజీలు : 8 వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## విద్యాశాఖలో నూతన సంస్కరణలు తీసుకురావాలి..

## ఉద్యమంలో టీచర్లది కీలకపాత్ర..



సెప్టెంబరు 5 (సందేశం టైమ్స్) : తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వం పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యను అందుబాటులోకి తెచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కార్పొరేట్ విద్య కంటే సర్కార్ బడుల్లో నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. టీచర్స్ డే సందర్భంగా శిల్పకళా వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు..

మిగతా 2 లో...

## బీఆర్ఎస్ పార్టీకి

## కేసీఆరే సుప్రీం:

## హరీష్‌రావు




అమరావతి, సెప్టెంబరు 5 (సందేశం టైమ్స్) : బీఆర్ఎస్ పార్టీకి అధినేత కేసీఆరే సుప్రీం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఉద్ఘాటించారు. ఎవరి విషయంలోనైనా నిర్ణయం పార్టీదేనని స్పష్టం చేశారు. లండన్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ఇవాళ(శుక్రవారం) నిర్వహించారు. ఈ సమావేశంలో హరీష్‌రావు పాల్గొని మాట్లాడారు. ప్రజలకు సేవ చేయడమే తనకు కేసీఆర్ నేర్పించారని నొక్కిచెప్పారు.మేడిగడ్డ మూడు పిల్లర్లు కుంగితే రేవంత్‌రెడ్డి సర్కార్ రాద్ధాంతం చేస్తోందని ధ్వజమెత్తారు. ఏడాదిన్నర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. వానాకాలంలో విద్యుత్ డిమాండ్ ఉండదని చెప్పుకొచ్చారు. ఆ సమయంలో బాహుబలి మోటార్లతో నీటిని ఎత్తిపోసుకోవచ్చని తెలిపారు. హైడ్రాతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని విమర్శించారు. ఎన్నారైలు తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు ఎందుకు పెట్టడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీష్‌రావు ప్రశ్నించారు.

## కల్వకుంట్ల కుటుంబం

## తెలంగాణ వనరులను దోచుకుంది:

## కడియం శ్రీహరి



జనగామ,సెప్టెంబరు 5 (సందేశం టైమ్స్) : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాట్ కామెంట్స్ చేశారు. కల్వకుంట్ల కుటుంబంలో జరుగుతున్న గొడవలు ఆస్తికి సంబంధించినవేనని ఆరోపించారు. ఇవాళ(శుక్రవారం) జనగామ జిల్లాలోని లింగాల గణపురం మండలం నవాబుపేట రిజర్వాయర్ నుంచి సాగునీటిని విడుదల చేశారు. అనంతరం కడియం శ్రీహరి మీడియాతో మాట్లాడారు.

మిగతా 2లో...

## గణేష్ ఉత్సవాల్లో

## రాజకీయ రగడ..

### మంత్రి కోమటిరెడ్డిని అడ్డుకున్న బీజేపీ నేతలు



నల్లగొండ, సెప్టెంబరు 5 (సందేశం టైమ్స్) : నల్లగొండ పాతబస్తీ ఒకటో నంబర్ వినాయకుడి వద్ద ఇవాళ(శుక్రవారం) తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిప్రసంగిస్తుండగా బీజేపీ నేతలు అడ్డుకున్నారు. గణేష్ ఉత్సవాల్లో రాజకీయాలు మాట్లాడటమేంటని బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటనతో కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య తోపులాట జరిగింది.ఈ క్రమంలో పోలీసులు జోక్యం చేసుకున్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌కి వర్షిత్ రెడ్డిని తరలిస్తుండగా పోలీసులను బీజేపీ కార్యకర్తలు, నేతలు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీజేపీ నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో వారిని అక్కడి నుంచి పోలీసులు పంపించి వేస్తున్నారు. అన్యాయంగా బీజేపీ నేతలను అరెస్ట్ చేస్తే చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహారిస్తున్నారని బీజేపీ నేతలు ధ్వజమెత్తారు.

## మహిళలకు

## రూ.1600 విలువైన ఇందిరమ్మ చీరలు



సెప్టెంబరు 5 (సందేశం టైమ్స్) : దసరా పండుగ సందర్భంగా తెలంగాణలో ప్రతి ఆడబిడ్డకు పండుగ ఆనందాన్ని పంచేందుకు రేవంత్ సర్కార్ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. దసరా, బతుకమ్మ వేడుకలు రాష్ట్రంలో అత్యంత పెద్ద పండుగలుగా జరుపుకుంటారు. బతుకమ్మ సందర్భంగా కొత్త చీర కట్టుకోవాలని ప్రతి మహిళ కోరుకుంటుంది. అయితే ఆర్థిక పరిస్థితుల కారణంగా ప్రతి ఒక్కరూ కొత్త బట్టలు కొనలేరు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది.ఇప్పటికే ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద ప్రతి మహిళకు రెండు చీరలు అందించనున్నారు. ఒక్కొక్కటి రూ.800 విలువ చేసే ఈ చీరలు కలిపి రూ.1600 రూపాయల కానుకగా ఇవ్వబోతున్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో చీరలు పంపిణీ చేసినప్పటికీ అవి నాసిరకంగా ఉండటం వల్ల విమర్శలు వచ్చాయి. చాలా మంది ఆ చీరలను ఉపయోగించలేకపోయారు. ఆ తప్పిదాలను పునరావృతం చేయకుండా ఈసారి కాంగ్రెసు ప్రభుత్వం నాణ్యమైన చీరలు అందించేందుకు చర్యలు తీసుకుంది.

## రైతు సంక్షేమమే ధ్యేయం..

### గంగమ్మ తల్లికి పూజలు

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదాద్రి,సెప్టెంబరు 5 (సందేశం టైమ్స్) : రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం జనగాం జిల్లాలోని నవాబుపేట రిజర్వాయర్ నుండి ఆలేరు నియోజకవర్గంలోని గుండాల మండలానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, యశస్విని రెడ్డితో కలసి నీటిని విడుదల చేసారు.ఈసందర్భంగా బీర్ల ఐలయ్య గేటు తిప్పి గుండాల మండలానికి నీటిని విడుదల చేసి, గుండాల వైపు వెళ్తున్న గంగమ్మ తల్లికి పువ్వులు, కుంకుమ, పసుపు సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.

## ఫలించిన ప్రభుత్వ ప్రయత్నం.. తెలంగాణకు యూరియా రాక..



హైదరాబాద్,సెప్టెంబరు 5 (సందేశం టైమ్స్) : తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ప్రభుత్వం చెప్పిన గుడ్ న్యూస్‌తో ఎట్టకేలకు రైతలకు యూరియా కష్టాలు తీరనున్నట్లు కనిపిస్తున్నాయి. యూరియాపై ప్రభుత్వం చేసిని కసరత్తుకు ప్రతిఫలంగా కేంద్ర ప్రభుత్వం రాష్టానికి యూరియాను సరఫరా చేసింది. శుక్రవారం) రాష్ట్రానికి 11, 181 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.. యూరియా సరఫరా పెరుగుతున్న నేపథ్యంలో రైతు వేదికల వద్ద అదనపు యూరియా సేల్ కౌంటర్లు ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 20 రోజులు.. రోజుకు 10,000 మెట్రిక్ టన్నుల చొప్పున రాష్ట్రానికి సరఫరా చేయాల్సిందిగా కేంద్రాన్ని కోరినట్లు ఆయన చెప్పారు. రేపు మరో 9039 మెట్రిక్ టన్నులు యూరియా వస్తుందని పేర్కొన్నారు. మూత పడటంతో కేంద్రం దేశీయ తయారీ యూనిట్ల నుంచి కూడా

మిగతా 2లో...

మొదటి పేజీ తరువాయి

# విద్యాశాఖలో నూతన సంస్కరణలు తీసుకురావాలి..

ఉద్యమంలో టీచర్లది కీలకపాత్ర..

తెలంగాణ ఉద్యమంలో టీచర్లది కీలకపాత్ర అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదం చేర్చింది టీచర్లే అని స్పష్టం చేశారు. తెలంగాణ పునర్నిర్మాణంలో కూడా ఉపాధ్యాయులది ముఖ్యమైన పాత్ర అని చెప్పుకొచ్చారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యమైనదని తెలిపారు. విద్యాశాఖలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. అందుకే విద్యాశాఖను తానే పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. టీచర్లను చిన్నచూపు చూసే ఆలోచన తమకు లేదన్నారు. తరచూ టీచర్ల సంఘాలతో చర్చలు జరుపుతున్నట్లు గుర్తు చేశారు.

గత పదేళ్లుగా విద్యారంగం నిర్లక్ష్యం..

గత బీఆర్ఎస్ ప్రభుత్వం 8 ఏళ్లుగా టీచర్ల నియామకం చేపట్టలేదని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. గత పదేళ్లుగా టీచర్ల బదిలీలు జరగలేదని తెలిపారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాలని ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. గత పాలకులు కేజీ టూ పీజీ ఉచిత విద్య అమలు చేయలేదని విమర్శించారు. గత పదేళ్లు విద్యను వ్యాపారంగా మార్చి సొమ్ముచేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పాలకులు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. గతంలో గురుపూజోత్సవానికి సీఎం వచ్చారా..? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం గురుపూజోత్సవాన్ని ఎందుకు నిర్వహించలేదని నిలదీశారు.

పేదల తలరాత మార్చేది చదువు ఒక్కటే..

ప్రభుత్వ పాఠశాలల్లో 27 లక్షల మంది చదువుతున్నట్లు సీఎం రేవంత్ స్పష్టం చేశారు. 11 వేల ప్రైవేటు పాఠశాలల్లో 37 లక్షల మంది చదువుతున్నారని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చాక 3 లక్షల మంది విద్యార్థులు.. ప్రైవేటు స్కూళ్ల నుంచి ప్రభుత్వ బడుల్లోకి చేరారని హర్షం వ్యక్తం చేశారు. టీచర్లకు జీతాలు ఇవ్వడమే కాదు.. సదుపాయాలు కూడా కల్పిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఫండ్స్ నుంచి స్కూల్స్‌కు అదనంగా రూ.130 కోట్లు ఇస్తున్నట్లు గుర్తు చేశారు. పేదల తలరాత మార్చేది చదువు ఒక్కటే నొక్కిచెప్పారు. స్కూళ్లలో పిల్లలతో కలిసి టీచర్లు కూడా మధ్యాహ్న భోజనం చేయాలని ఆయన సూచించారు.

రెండోసారి, మూడోసారి సీఎం అవుతా..

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఓయూకు వీసీని కూడా నియమించలేదని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చాక సోషల్ జస్టిస్ విత్ మెరిట్‌తో వీసీని నియమించామని వివరించారు. విద్య, పేద పిల్లల పట్ల టీచర్లు బాధ్యతగా ఉండాలని సూచించారు. విద్యలో ప్రపంచ దేశాలతో మనం పోటీ పడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి శిక్షణ ఇప్పిస్తామని అన్నారు. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ కోసం కమిటీ వేసినట్లు చెప్పారు. మీరు బాగా పనిచేస్తే రెండోసారి, మూడోసారి సీఎం అవుతా అని.. చెప్పుకొచ్చారు. ఫామ్‌హౌస్‌లో ఉండను.. కష్టపడతా, మీరు కష్టపడి పనిచేయాలని ఉద్ఘాటించారు.

ఒక్క గంజాయి మొక్క కూడా మొలవనివ్వను..

పిల్లల్లో ఉన్న నైపుణ్యాన్ని టీచర్లు గుర్తించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలిసోతెలీకో కొంతమంది పిల్లలు డ్రగ్స్ బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చిన్నచిన్న పట్టణాలకు డ్రగ్స్ చేరుకుంటున్నాయని పేర్కొన్నారు. తప్పుదోవ పడుతున్న పిల్లలను దారిమళ్లించాలని టీచర్లకు సూచించారు. గంజాయి, డ్రగ్స్ పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. తెలంగాణ గడ్డపై ఒక్క గంజాయి మొక్క కూడా మొలవనివ్వను అని నొక్కిటచెప్పారు. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. తెలంగాణలో ఎక్కడ గంజాయి మొక్క మొలిచినా.. వాళ్ల సంగతి తేల్చేందుకే ఈగల్ ఫోర్స్ పనిచేస్తోందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

## కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ వనరులను దోచుకుంది: కడియం శ్రీహరి

పదేళ్ల అధికారంలో కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ వనరులను దోచుకుందని విమర్శించారు. ధరణిని అడ్డుపెట్టుకొని వేల ఎకరాల భూములు కబ్జా చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుపెట్టుకొని కేసీఆర్ కుటుంబం వేల కోట్ల రూపాయలు సంపాదించిందని ఆక్షేపించారు. వేల ఎకరాల భూములు, వేలకోట్ల రూపాయలు పంచుకునే క్రమంలో కేసీఆర్ కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు కడియం శ్రీహరి.కేసీఆర్ కుటుంబ గొడవలతో తెలంగాణ ప్రజలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. తాను బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడానికి ప్రధాన కారణం కేసీఆర్ బిడ్డ లిక్కర్ కేసులో ఇన్వాల్వ్ అయినందుకేనని షాకింగ్ కామెంట్స్ చేశారు. కవిత లిక్కర్ కేసులో విచారణను ఎదుర్కోవడం అనేక రోజులు జైల్లో ఉండటం సరైన పద్ధతి కాదని తాను బయటకు వచ్చానని చెప్పుకొచ్చారు. అవినీతి డబ్బులను పంచుకోవడంలో వారి మధ్య జరిగిన గొడవే తప్పా.. మరి ఇంకా ఏం లేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు.

## ఫలించిన ప్రభుత్వ ప్రయత్నం.. తెలంగాణకు యూరియా రాక..

అదనంగా 30,000 మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి కేటాయించడానికి కేంద్రం అంగీకరించినట్లు తెలిపారు.దీని వలన రాష్ట్రంలో ఎరువుల సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉంటుందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. రామగుండం ఎరువుల కర్మాగారం నిలిచిపోయిన కారణంగా రాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణలోనికి తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు వెంటనే ఉత్పత్తి ఆరంభించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రులను కోరినట్లు చెప్పారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని వచ్చే 3,4 రోజుల్లో యూనిట్ తిరిగి కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చిందని ఆయన తెలిపారు. ఈ పరిణామాలతో తెలంగాణలో ఎరువుల లభ్యత మరింత మెరుగుపడుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు.

# నారాయణఖేడ్ నియోజకవర్గం లో మంత్రి పర్యటన



సందేశం టైమ్స్ న్యూస్ నారాయణఖేడ్ ప్రతీనిది సెప్టెంబర్ 05: రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా నారాయణ ఖేడ్ నియోజక వర్గ పర్యటన లో భాగంగా నారాయణ ఖేడ్ మున్సిపల్ పరిధి లోని జూకల్ అర్బన్ ఫారెస్ట్ లో 3 కోట్ల 9లక్షల రూపాయలతో ఎకో టూరిజం అభివృద్ధి లో భాగంగా అడ్వెంచర్ పార్క్ , చిల్డ్రన్ పార్క్ , సైక్లింగ్ ట్రాక్ పార్క్ , అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే డా . సంజీవ రెడ్డి గారితో కలసి శంకుస్థాపన చేశారు . ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులతో కలసి మొక్కలు నాటారు .ఈ కార్యక్రమం లో ఎం పి సురేష్ షెట్కార్ , సబ్ కలెక్టర్ ఉమా



హారతి , అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లు పాల్గొన్నారు .

## గణపతి నవరాత్రుల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు సన్మానిస్తున్న నిర్వాహకులు



సందేశం టైమ్స్ : సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 5: గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ గారు కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ 7వ డివిజన్ లో ( 191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు)వారు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ , మాజీ కార్పొరేటర్లు రఘువేంద్ర రావు, బాలాజీ నాయక్, రావి కిరణ్, పెద్దిరెడ్డి సుజాత వారు ప్రత్యేక పూజతో పాటుగా అన్నప్రసాధన వితరణ చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్టాలిన్ రెడ్డి , మంజునాథ్, సంబశివా రెడ్డి, దివాకర్ రెడ్డి, 191 ఎన్టీఆర్ నగర్ ప్రెసిడెంట్ రాజేష్ రామ్, వైస్ ప్రెసిడెంట్ లు పవన్, నర్సింహా నాయక్, దత్తు, అచ్చుత్, జనరల్ సెక్రటరీ పగడాల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కె.వి మోహన్, జాయింట్ సెక్రటరీ లు ఉపేందర్,నర్సింహా,మహిళా



అధ్యక్షురాలు శోభరణి మాజీ ప్రెసిడెంట్ కృష్ణ, కాలనీ వాసులు మల్లారెడి, పూర్ణ, మధు ,సతి రెడ్డి, నాగి రెడ్డి, నర్సింహా, శేఖర్ చిన్ను శేఖర్ మల్లేష్ ఆనంద్ కొండబాబు రాజు నవీన్ వెంకటేష్ యాదవ్, నరసింహ యాదవ్, పాండు, చారి,లోకేష్,జితేందర్, జితేందర్ రామ్, మహేందర్ నాయక్,చారి,కాంతారెడ్డి శేఖర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన సంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం



సందేశం టైమ్స్:నారాయణ ఖేడ్ నియోజకవర్గ ప్రతినిధి 5ఆగస్టు: ఈరోజు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో గల వైయస్సార్ భవన్ లో సంగారెడ్డి జిల్ల బీసీ సంక్షేమ సంఘం తరపున గౌరవ ఉపాధ్యాయులు తోట భాస్కర్ పి జి హెచ్ఎం తెల్లాపూర్ కొంక రమేష్ పిజిహెచ్ఎం మడపత్ చండీశ్వర్ స్వామి ఉపాధ్యాయురాలు నాగరాణి ఉపాధ్యాయులు ఆర్ కిష్టయ్యలింగాపురం అరవింద్ గారికి ఘనంగా సన్మానించడం జరిగినదిఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహకఅధ్యక్షులు ప్రభు గౌడ్ గారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి దిక్సూచి లాంటివారు మరియు విద్యార్థులకు మంచి చెడులు బోధిస్తూ సంఘాన్ని ముందుకు నడిపించడంలో ఎంతో సేవ చేస్తున్నారు గత 35 సంవత్సరాలుగా బిసిసంక్షేమ సంఘం తరపున ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరుగుతుంది అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకుల్ కృష్ణ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్ మరియు ప్రధాన కార్యదర్శి రాజేశ్వర స్వామి ముఖ్య సలహాదారులు చంద్రయ్య స్వామి కార్యదర్శి సుధాకర్ గౌడ్, జిల్లా కార్యనిర్వాక అధ్యక్షురాలు నాగరాణి మంగ గౌడ్ వీరమని జ్యోతి శ్రీనివాస్ రవి వెంకటేశం పాల్గొన్నారు.


## తారా డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం

సందేశం టైమ్స్ :సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 5: సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ భారత దేశంలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేయడమే కాకుండా భారత విద్యా విధానాన్ని ఉన్నత స్థాయిలో నిలపడానికి కారణం అయినారు అని, అందుకుగాను సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించు కుంటామని తెలిపినారు. వ్యక్తిలో విజ్ఞానాన్ని నింపి అజ్ఞానాన్ని ప్రార దోలేవాడు గురువు అని ,అందుకొరకే గురువు భగవంతుడితో సమానమని గురువు నేర్పిన అడుగుజాడలలో నడిచిన వ్యక్తులు సమాజంలో ఉన్నత పౌరులుగా రాణిస్తున్నారని సమాజంలో గురువు విలువ వెలకట్టలేనిదని, అందుకే గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వర గురు సాక్షాత్ పరబ్రహ్మ అని భారతీయ జ్ఞాన పరంపర తెలుపుతుందని తెలియజేసినారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో



హరితహారంలో భాగంగా చెట్లను నాటడం జరిగింది. ఈ కార్యక్రమములో ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# దృష్టిలోపం ఉన్నా ఇంటర్‌లో సైన్స్ చదవొచ్చు



అమరావతి,సెప్టెంబర్ 5 (సందేశం టైమ్స్): దృష్టిలోపం ఉన్న విద్యార్థులు ఇకపై ఇంటర్మీడియట్‌లో సైన్స్ గ్రూపులు తీసుకుని చదవొచ్చు. సైన్స్ గ్రూపుల్లో ప్రాక్టికల్స్ చేయలేరు కాబట్టి వారికి ఇంతవరకూ ఆ అవకాశం ఇవ్వలేదు. జాతీయ విద్యాసంస్థలు, సీబీఎసఈలో దృష్టిలోపం ఉన్న వారినీ సైన్స్ గ్రూపుల్లో చేర్చుకుంటున్నారని, తమకూ అవకాశం కల్పించాలని అనేక మంది రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీనిపై సమీక్ష నిర్వహించిన మంత్రి లోకేశ్ వారికీ అవకాశం కల్పించాలని ఆదేశించారు. అందుకు అనుగుణంగా ఇంటర్ విద్యాశాఖ ఈ విద్యా సంవత్సరం నుంచే వారిని సైన్స్ గ్రూపుల్లోకి అనుమతించింది.

# వర్షాలు తగ్గుముఖం.. కోస్తాలో పెరిగిన ఎండ



విశాఖపట్నంసెప్టెంబర్ 5 (సందేశం టైమ్స్): తీవ్ర అల్పపీడనం బుధవారం రాత్రి ఉత్తర ఒడిశాలో తీరం దాటింది. తర్వాత పశ్చిమ వాయవ్యంగా పయనించే క్రమంలో బలహీనపడి ఉత్తర ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ పరిసరాల్లో కొనసాగుతోంది. అల్పపీడనం రాష్ట్రానికి దూరంగా ఉండడంతో వర్షాలు తగ్గుముఖం పట్టాయని పేర్కొంది. దక్షిణ కోస్తాలో పలుచోట్ల ఎండతీవ్రత కొనసాగింది. నెల్లూరులో 37.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.

# కాఫీ తోటల రైతులకు అండగా ప్రభుత్వం



పాడేరు,సెప్టెంబర్ 5 (సందేశం టైమ్స్): అల్లూరి జిల్లా అరకులోయ మండలంలో బెర్రీ బోరర్ తెగులు సోకి నష్టపోతున్న కాఫీ తోటల రైతులను ఆదుకోవాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. చినలబుడు పంచాయతీ పరిధిలోని పకనకుడి, తురాయిగూడ, మాలిసింగారం, తుడిము, చినలబుడు, మాలివలస గ్రామాల్లో కాఫీ పంటకు బెర్రీ బోరర్ సోకింది. వ్యాధి కారణంగా పంట నష్టపోయిన గిరిజన రైతులకు (దిగుబడిని అంచనా వేసి) కిలోకు రూ.50 చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, అధిక మొత్తంలో నష్టపోయిన రైతులకు ఆ పంటను భూమిలో పూడ్చేందుకు (తెగులు వ్యాప్తి చెందకుండా) ఎకరానికి రూ.5 వేలు చొప్పున సాయం అందించనుంది. ఈ సమస్య పరిష్కారానికి కలెక్టర్ చైర్మన్‌గా కమిటీని ఏర్పాటు చేసింది.

# ఫిబ్రవరి 15 నుంచి ఇంటర్నేషనల్ నేవీ ఫ్లీట్ రివ్యూ



విశాఖపట్నంసెప్టెంబర్ 5 (సందేశం టైమ్స్): వచ్చే ఏడాది ఫిబ్రవరి 15 నుంచి 20 వరకు విశాఖపట్నంలో నేవీ ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్)–2026 నిర్వహించనున్నారు. దీనికి రాష్ట్రపతి, ప్రధానిలతో పాటు 135 దేశాల నుంచి ప్రతినిధులు హాజరుకానున్నారు. కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం ఇప్పటి నుంచే సన్నాహాలు చేస్తోంది. కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించి ఆయా శాఖలు చేపట్టాల్సిన పనులపై మార్గదర్శనం చేశారు. సమావేశంలో సీపీ శంఖబ్రత బాగ్చి, నేవీ కమాండర్ వై.కె.కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# రవాణాకు లాభం మెండు




విజయవాడ సిటీ,సెప్టెంబర్ 5 (సందేశం టైమ్స్): కేంద్ర ప్రభుత్వం జీఎస్టీలో చేసిన మార్పులు రవాణా రంగానికి కొన్ని అంశాల్లో లాభదాయకంగా, మరికొన్ని అంశాల్లో అదనపు భారం వేసేలా ఉన్నాయని ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యాదర్శి వైవీ ఈశ్వరరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. వాహనాలపై జీఎస్టీ 28 నుంచి 18 శాతానికి తగ్గించడంతో లారీ చాసిసలు, టైర్లు, 1,500 సీసీలోపు ఉన్న కార్లు, 1,200 సీసీలోపు ఉన్న పెట్రోల్, ఎలక్ట్రిక్ కార్ల ధరలు తగ్గుతాయని, థర్డ్‌పార్టీ ఇన్సూరెన్స్‌పై 12 నుంచి 5 శాతం జీఎస్టీ తగ్గింపు వాహన యజమానులకు లాభదాయకంగా ఉంటుందని పేర్కొన్నారు. అయితే, ఐటీసీపై 12 నుంచి 18 శాతం పెంపు పెద్ద లాజిస్టిక్ కంపెనీలపై అదనపు భారం మోపుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

సామాన్యులు, వ్యాపారులకు మేలు: ఏపీ చాంబర్స్

జీఎస్టీలో సంస్కరణలను రాష్ట్ర వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య (ఏపీ చాంబర్స్) స్వాగతించింది. జీఎస్టీ శ్లాబుల తగ్గింపుతో సామాన్యులు, వ్యాపారులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుతుందని, సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ఎంఎసఎంఈలకు ఉపశమనం కల్పించడంతోపాటు కొత్త అవకాశాలను అందిస్తుందని చాంబర్స్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొట్లూరి భాస్కరరావు, బి.రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎన్ఐఆర్ఎఫ్‌లో విజ్ఞాన్‌కి 70వ ర్యాంకు



గుంటూరు(విద్య)సెప్టెంబర్ 5 (సందేశం టైమ్స్): కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ (ఎంహెచ్ఆర్డీ) విడుదల చేసిన 2025వ సంవత్సరం ఉన్నతస్థాయి విద్యాసంస్థల ఎన్ఐఆర్ఎఫ్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్) ర్యాంకుల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీకి జాతీయస్థాయిలో 70వ ర్యాంకు లభించిందని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీకి 70వ ర్యాంకు లభించిందన్నారు. అదే విధంగా ఇంజనీరింగ్ విభాగంలో కూడా 80వ ర్యాంకు సాధించినట్టు చెప్పారు. టీచింగ్ లెర్నింగ్ రిసోర్సెస్, రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్, గ్రాడ్యుయేషన్ ఔట్‌కమ్స్, ఔట్‌రీచ్ అండ్ ఇంక్లూజివిటీ, పీఆర్ పర్‌సెప్షన్ కేటగిరీల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ పనితీరును కేంద్రం పరిశీలించి 100 పాయింట్ల స్కోర్ ప్రామాణికంగా ఈ ర్యాంకులను కేటాయించిందన్నారు. ఎన్ఐఆర్ఎఫలో ఉత్తమ ర్యాంకు సాధించడానికి కృషి చేసిన ఐక్యూఏసీ టీంను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్సలర్, కల్నల్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు ప్రత్యేకంగా అభినందించారు.

# యూరియా కోసం ఆందోళన వద్దు



సెప్టెంబర్ 5 (సందేశం టైమ్స్):'రాష్ట్రంలో ఎక్కడా యూరియా కొరత లేదు. అన్ని జిల్లాల్లో సరిపడా నిల్వలు ఉన్నాయి. రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు' అని సీఎస్ విజయానంద్ స్పష్టం చేశారు. రైతులు ఇబ్బందులు పడుతున్నారం టూ జరుగుతున్న ప్రచారాన్ని ఖండించాలన్నారు. రైతులకు, ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని కోరారు. జిల్లా కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని రైతు సేవా కేంద్రాలు, పీఏసీఎస్‌ల్లో ఎరువుల రోజువారీ ఓపెనింగ్, క్లోజింగ్ బ్యాలెన్స్‌ను డిస్‌ప్లే చేయాలన్నారు.

# ప్రయివేటుకు పులివెందుల వైద్య కళాశాల



సెప్టెంబర్ 5 (సందేశం టైమ్స్):రాష్ట్రంలోని కూటమి సర్కారు జిల్లాలోని పులివెదుల మెడికల్ కళాశాలను ప్రయివేటుకు అప్పగించింది. విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన నిర్వహించిన కేబినెట్ భేటీలో మంత్రి వర్గ సమావేశం ఆమోదించింది. రాష్ట్రంలోని పలు మెడికల్ కళాశాలలోపాటు పులివెందుల మెడికల్ కళాశాల పిపిపి మోడ్‌లో సేవలందించనున్నట్లు తెలుస్తోంది. ఎపి ఇంటెగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా చింత గ్రీన్ ఎనర్జీ ప్రయివేట్ లిమిటెడ్ ద్వారా కొండాపురం మండలంలో కొప్పోలు పంప్డ్‌స్టోరేజీ పవర్ ప్రాజెక్టును 360 మెగావాట్ల నుంచి 2,400 మెగావాట్లకు పెంచనుంది. గండికోటను లోయర్ రిజర్వాయర్‌గా ఉపయోగించుకోనుంది. వన్‌టైమ్ ఫిల్లింగ్, ఎవరా పరేషన్ నష్టాలకు 38 ఎంసిఎం కేటాయింపులు ఆమోదం తెలిపింది. జమ్మలమడుగు, ముద్దనూరు మండలాల్లోని పలు గ్రామాల్లో 100 మెగావాట్ల విండ్ పవర్ కెపాసిటీ, మైలవరం మండలంలో 60 మెగావాట్ల 84ఎం.డబ్ల్యూపీ.డిసి సోలార్ కెపాసిటీతో 100 మెగావాట్ల విండ్, సోలార్ హైబ్రిడ్ పవర్ ప్రాజెక్టు అభివృద్ధి, రిన్యూవబుల్ ఎనర్జీ పవర్ కెపాసిటీ, విండ్ రిసోర్స్ అసెస్‌మెంట్ స్టడీలకు కేటాయించిన ప్రాంతాల్లో ఓవర్‌లాపింగ్ చేయడానికి అంగీకరిం చిం ది. దీపం–2 పథకం కింద జిల్లాలో ఐదు కిలోల గ్యాస్ లబ్ధిదారులు రూ.14.2 కిలోల గ్యాస్ సిలిండర్ దారులుగా మారును న్నారు.

# జాతీయ రహదారిపై లారీ దగ్ధం



కదిరిఅర్బనసెప్టెంబర్ 5 (సందేశం టైమ్స్): మండలంలోని కాళస ముద్రం గ్రామం వద్ద జా తీయ రహదారిపై ఆగి ఉన్న లారీలో మంటలు చెలరేగి పూర్తి గా దగ్ధమైంది తమిళనా డు నుంచి పైవుడ్స్‌తో మహారాష్ట్రకు వెళ్తున్న లారీని డ్రైవర్ షణ్ముక కాళసముద్రం వద్ద ని లిపి వంట చేయడానికి ప్రయత్నిస్తున్నాడు. సిలిండర్ నుంచి మంటలు ఎగిసిపడడంతో డ్రైవర్ పరుగులు తీశాడు. లారీకి మంటలు వ్యా పించి పూర్తిగా కాలిపోయింది. స్థానికుల ఇచ్చిన సమాచారంతో వచ్చి మంటలు అదుపులోకి తెచ్చినట్లు అగ్నిమాపక అధికారి దేవళానాయక్ తెలిపారు.

# అదనపు ఆర్‌టిసి సేవలు అవసరం: ఎస్ఎఫ్ఐ



సెప్టెంబర్ 5 (సందేశం టైమ్స్): విద్యార్థుల సౌలభ్యం కోసం ఉదయం, సాయంత్రం వేళల్లో అదనంగా ఆర్‌టిసి బస్సు సర్వీసులను వేయాలని ఎస్ఎఫ్ఐ బృందం కోరింది. జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాల యంలో పీడీ కెవి.రావుకి ఎస్ఎఫ్ఐ బృందం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు, నగర ఉపాధ్యక్షులు సత్యం మాట్లాడుతూ తుని, కాకినాడ, ఏలేశ్వరం డిపో పరిధిలోని 19 మండలా లకు చెందిన విద్యార్థులు ఆర్‌టిసి బస్సు ల్లోనే వివిధ ప్రాంతాలకు వెళ్లి విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. అయితే సరియైన రీతిలో ఆర్‌టిసి సర్వీసులు లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బం దులను ఎదుర్కొంటున్నారని అన్నారు. కావున ఉదయం, సాయంత్రం వేళల్లో ఆర్‌టిసి ద్వారా అదనపు సర్వీసులు వేయా లని, విద్యా సంస్థల వద్ద బస్సును ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వికె.రాయ పురం, మాధవపట్నం, కరప, వేళంగి, పటవల, తుని డిగ్రీ కళాశాల, అన్నవరం డిగ్రీ కళాశాల వద్ద బస్సులు ఆపడం లేద న్నారు. ఆయా బస్ పాయింట్ల వద్ద బస్సు ల ఆపాలని, తుని నుంచి శంఖవరం మీదు గా వేళంగి బస్సు సర్వీసును పున్ణప్రారం భించాలని డిమాండ్ చేశారు.

# చెరువు గండిని పూడ్చిన రైతులు



గజపతినగరం రూరల్ :సెప్టెంబర్ 5 (సందేశం టైమ్స్): మండలంలోని పాతబగ్గాం సమీపంలో ఉన్న అసల చెరువుకు గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ నుంచి నీరు వచ్చి నీరు చేరడంతో గండి పడింది. దీంతో 30 ఎకరాలు వరకు వరి పొలాలు ముంపునకు గురయ్యాయి. అప్రమత్తమైన స్థానిక రైతులు తమ సొంత సొమ్ముతో ట్రాక్టర్ల ద్వారా మట్టిని తీసుకుని వచ్చి గండిపడిన ప్రాంతాన్ని మట్టితో పూడ్చారు. కొత్తబగ్గాం, గంగుచోళ్లపెంట రెవెన్యూకు చెందిన వరి పొలాలు ఎగువ నుంచి వచ్చిన వరద నీటికి ముంపుకు గురయ్యాయి.తామర చెరువుకు గండిరేగిడి: మండలంలోని ఉంగరాడ తామర చెరువుకు ఉదయం గండి పడింది. పొలంలో ఉన్న రైతులు, రైతు కూలీలు గమనించి స్థానిక టిడిపి నాయకులు, సర్పంచ్ చల్లా భుజంగరావుకు సమాచారం అందించారు. దీంతో రెవెన్యూ అధికారులకు సమాచారం అందించడంతో తక్షణమే స్పందించి తహశీల్దార్ ఐ. కృష్ణలత, ఆర్ఐ రవికుమార్ తామర చెరువు వద్దకు చేరుకున్నారు. గండిని పూడ్చేందుకు జెసిబి రప్పించి మట్టితో పూడ్చారు. గండి పూడ్చడంతో పెను ప్రమాదం తప్పిందని రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

# కుప్పంలో జల సిరుల సవ్వడి



కుప్పం, సెప్టెంబర్ 5 (సందేశం టైమ్స్): చిత్తూరు జిల్లా కుప్పం మండలం పరమసముద్రం మొరవ పారింది. నీటి విడుదల సందర్భంగా సీఎం చంద్రబాబు చెప్పినట్లు కుప్పం నియోజకవర్గానికి రెండేళ్ల ముందుగానే కృష్ణా పుష్కరాలు వచ్చేశాయి. హంద్రీనీవా కాలువలో ఉరకలెత్తి వస్తున్న కృష్ణా జలాలు, పరమసముద్రం చెరువు నిండి మొరవ పారి, వీరప్పనాయుని చెరువు వైపు వడివడిగా సాగుతున్నాయి. హంద్రీనీవా కాలువ చుక్క నీరు లేకుండా ఎండిపోయిందంటూ వైసీపీ వర్గాలు చేసిన ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని తేలిపోయింది. శ్రీశైలం నుంచి 733 కిలోమీటర్లు ప్రయాణించిన కృష్ణమ్మ పరమసముద్రం చెరువును నింపి, మొరవల గుండా పారింది. పరిసర గ్రామాల ప్రజలు పిల్లాపాపలతో తరలివచ్చారు. కోళ్లను గావు ఇచ్చి గంగమ్మకు మొక్కులు తీర్చుకున్నారు.

# ప్లాస్టిక్ రహిత పుట్టపర్తిగా మారుద్దాం




పుట్టపర్తి రూరల్,సెప్టెంబర్ 5 (సందేశం టైమ్స్): ప్లాస్టిక్ రహిత మున్సి పాలిటీగా పుట్టపర్తిని మారుద్దామని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పిలు పునిచ్చారు. ప్లాస్టిక్ రహిత పుట్టపర్తిగా మారుద్దామని మునిసిపల్ కమి షనర్ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే స్థానిక మునిసిపల్ కార్యాలయం వద్ద ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాలన్నారు.పట్టణంలో ఫ్లెక్సీలు, ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్ల విక్రయాలను నిషేధించేలా ప్రజల్లో మునిసిపల్ ఆదికారులు చైతన్యం తీసుకరావాలన్నారు. జనపనార బ్యాగులు, క్లాత బ్యాగుల వాడకంపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ రత్నప్పచౌదరి, నాయకులు కొత్తపల్లి జయప్రకాష్, రామాంజి నేయులు, మునిసిపల్ ఏఈ స్వాతి సిబ్బంది పాల్గొన్నారు.రైతులు కోరిన వెంటనే ఎరువులు, యూ రియాను కూటమి ప్రభుత్వం అందిస్తోందని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొ న్నారు. ఆమె మండలంలోని సీకిరేవులపల్లిలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాసులరెడ్డి సోదరుడు బయ్యారెడ్డి వైకుంఠ సమారాధానకు హాజర య్యారు. అనంతరం ఆమె రైతులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో రైతులకు అవసరమైనంత యూరియా, ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వంపై బురదచల్లడానికి వైసీపీ కుట్ర పన్నుతోందన్నారు. నాయకులు శ్యామ్‌బాబు, శివారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగేంద్రకుమార్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, రామక్రిష్ణ, భాస్కర్, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

# కేరళకు తరలిస్తూ.. ఐదు కిలోలతో వ్యక్తి అరెస్టు



సెప్టెంబర్ 5 (సందేశం టైమ్స్): కేరళ రాష్ట్రానికి 16.5 కిలోల గంజాయి తరలిస్తూ ముగ్గు రు పోలీసులకు పట్టుబడ్డారు. కాశీబుగ్గ సీఐ పి.సూర్యనారాయణ ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఒడిశాకు చెందిన గంజా యి సాగుచేసే రైతు ఇతర ప్రాంతాలకు గంజాయి తరలిస్తే అధిక మొత్తంలో డబ్బులు ఇస్తానని అదే రాష్ట్రం గజపతి జిల్లా తబరాడ గ్రామానికి చెందిన అరబింద్ ఆనంద్‌కు చెప్పాడు. ఈ క్రమంలో కేరళ రాష్ట్రంలో ఓ బ్రోకరకు 16.5 కిలోల గంజాయి అం దించాలని కోరాడు. దీంతో అదే గ్రామానికి చెందిన అవినాష్ రైతా, కృష్ణచంద్రపూర్ గ్రామానికి చెందిన మటిలాల్ లిమా (మహిళ)తో కలిసి అరబింద్ ఆనంద్ బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహనం పై గంజాయితో పలాస రైల్వేస్టేషన్‌కు వస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వీరిని అరెస్టు చేసి గురువా రం కోర్టులో హాజరుపరిచారు. వీరికి సహకారం అందించిన రైతు, బ్రోకర్ల కోసం వెతుకుతున్నారు. ఎస్ఐ నర్సింహమూర్తి, సిబ్బంది ఉన్నారు.

ఐదు కిలోలతో వ్యక్తి అరెస్టు

పలాస రైల్వే స్టేషన్ పరిసరాల్లో రైల్వే, ఆర్‌పీ ఎఫ్ పోలీసులు సంయుక్తంగా తనిఖీ లు హించారు. ఆ సమయంలో అనుమానాస్పం దగా బెహరా కామేశ్వరరావు అనే వ్యక్తి తిరుగు తుండగా, అతడ్ని తనిఖీ చేయగా ఐదు కిలోల గంజాయి ఉ న్నట్టు గుర్తించారు. మోహనరావు వజ్రపుకొత్తూరు మండలం నువ్వలరేవు గ్రామ స్థుడిగా పోలీసులు తెలిపారు. ఒడిశా రాష్ట్రం మో హన ప్రాంతంలో భాను అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసి ఈ ప్రాంతంలో అమ్ముతున్నట్టు గుర్తించారు. అతడ్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# గ్రామ సింహాల బెడద

**అచ్యుతాపురం ప్రధాన రహదారిలో గుంపుగా చేరిన కుక్కలు**

**ప్రధాన రహదారులు, వీధుల్లో గుంపులుగా సంచారం**

**%నానాటికీ పెరిగిపోతున్న శునకాల సంతతి**

**రోడ్లపైకి రావడానికి భయపడుతున్న జనం**




అచ్యుతాపురం/ అచ్యుతాపురం రూరల్, సెప్టెంబర్ 5 (సందేశం టైమ్స్): అచ్యుతాపురం, మోసయ్యపేట, వెదురువాడ పంచాయతీలు, పూడి ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పరిసరాల్లో గ్రామ సింహాలు స్వైర విహారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. పగలు, రాత్రి అన్న తేడా లేకుండా ప్రధాన రహదారులు, వీధుల్లో గుంపులుగా సంచరిస్తున్నాయి. పక్కనే వున్న మునగపాక మండలంలోని పలు గ్రామాల్లో కుక్కల నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. దీంతో అక్కడి నుంచి పలు కుక్కలు అచ్యుతాపురం మండలంలోకి వచ్చేస్తున్నాయి. రహదారులపై గుంపులుగా సంచరిస్తుండడంతో ఎక్కడ తమపై దాడి చేస్తాయోనని చిన్నారులు, వృద్ధులు, మహిళలు భయపడుతున్నారు. పంచాయతీ సిబ్బంది గతంలో ఏడాదికి ఒకసారి కుక్కలను పట్టి, దూరంగా కొండప్రాంతాల్లోకి తీసుకెళ్లి విడిచిపెట్టేవారు. అయితే దీనిపై కొన్ని స్వచ్ఛంద సంస్థలు కోర్టులో పిటిషన్ వేయడంతో పంచాయతీ సిబ్బంది అప్పటి నుంచి కుక్కల పట్టివేతను నిలుపుదల చేశారు. దీంతో గ్రామాల్లో కుక్కల సంతతి విపరీతంగా పెరిగిపోతున్నది. రాత్రివూట విధులకు హాజరయ్యే ఉద్యోగులు, అదే విధంగా విధులు ముగించుకుని ద్విచక్ర వాహనాలపై ఇళ్ల వెళ్లే ఉ ద్యోగులు కుక్కల గుంపులను చూసి భయపడుతూ ప్రయాణం సాగిస్తున్నారు. వీధి కుక్కలు కరిస్తే.. ర్యాబిస్ వ్యాధిబారిన పడే ప్రమాదం వుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కాగా కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని ఐద్వా మండల కన్వీనర్ ఆర్.లక్ష్మి ఎంపీడీఓ చిన్నారావుకు వినతిపత్రం అందించారు.

# హైడ్రా పేరిట మోసం..
# రూ.50 లక్షలు వసూలు



సెప్టెంబర్ 5 (సందేశం టైమ్స్):ఓ వ్యక్తితో కలిసి డిజిటల్ మీడియా ప్రతినిధులు హైడ్రాపేరు చెప్పి కొందరు రూ.50 లక్షలు వసూలు చేయడంతో ఆ సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేసింది. హైడ్రాకు ఫిర్యాదు చేయాలనుకుంటే బుద్ధభవన్‌లోని సంస్థ కార్యాలయంలో అధికారులను నేరుగా సంప్రదించాలని కమిషనర్ ఏవీ రంగనాథ్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ఆక్రమణలు, కబ్జాలపై ఫిర్యాదు చేయవచ్చున్నారు. హైడ్రా అధికారులు బంధువులు, మిత్రులు, సన్నిహితులు.. మీ పనులు చేయిస్తామంటూ కొందరు వ్యక్తులు ప్రజలను మభ్యపెట్టి.. అక్రమార్జనకు పాల్పడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, మోసపోవద్దని సూచించారు. తుక్కుగూడ మునిసిపాలిటీ మంఖాల్ గ్రామం పరిధిలో వర్టెక్స్ నిర్మాణ సంస్థ లే అవుట్ అభివృద్ధి చేసింది. సూరం చెరువును ఆక్రమించడంతో పాటు కొత్తకుంటలో మట్టిపోసి బాక్స్ డ్రైన్ నిర్మించిందనే ఫిర్యాదు హైడ్రాకు అందింది. విచారణ చేపట్టిన హైడ్రా నిర్మాణ సంస్థపై రెండు కేసులు నమోదు చేసింది. తమ భూమిని ఆక్రమించి వర్టెక్స్ సంస్థ రోడ్డు నిర్మించిందని చైతన్యరెడ్డి హైడ్రాకు ఫిర్యాదు చేశాడు.%ఇరు పక్షాలతో అధికారులు మాట్లాడారు. ఈ క్రమంలో ఫిర్యాదుకు సంబంధించి ఓ వ్యక్తికి రూ.50 లక్షలు ఇచ్చానని చెప్పాడు. దీనిపై సమగ్ర విచారణ జరిపిన హైడ్రా.. హైకోర్టు బార్ కౌన్సిల్ నుంచి తొలగించిన ఓ వ్యక్తి, అందరి జీవితాల్లో 'వెలుగు'లు నింపుతామనే ఓ డిజిటల్ మీడియా రిపోర్టర్, మరో డిజిటల్ మీడియా ప్రతినిధి కలిసి డబ్బులు తీసుకున్నట్టు నిర్ధారణకు వచ్చారు. రంగనాథ్ ఆదేశాల మేరకు అధికారులు ఆ ముగ్గురిపై పహడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# ఖైరతాబాద్ మహా గణపతి
# దర్శనానికి రావొద్దు..



%ఖైరతాబాద్(హైదరాబాద్):సెప్టెంబర్ 5 (సందేశం టైమ్స్): ఖైరతాబాద్ మహా గణపతి దర్శనాలు గురువారంతో ముగిశాయని, శుక్రవారం ఎవరూ రావొద్దని సైఫాబాద్ డివిజన్ ఏసీపీ సంజయ్ కుమార్ సూచించారు. ఉదయం నుంచే నిమజ్జన పనులు ప్రారంభించారు. గణపతిని తరలించే భారీ ట్రాలీపై బేస్ పనులకు వెల్డింగ్ చేస్తున్నారు.%గణపతిని తరలించే ట్రాలీకి రథసారధిగా ఈసారి ఎం.వెంకట్ రెడ్డి వ్యవహరించనున్నారు. భారీ గణపతిని ఈయన గతంలో మూడు సార్లు తరలించిన అనుభవం ఉంది. ఎస్టీసీ ట్రాన్స్‌పోర్ట్‌కు చెందిన లో బెడ్ వాహనాన్ని శోభాయాత్రకు వినియోగిస్తున్నారు. ఇది 100 టన్నుల బరువును తరలించగలదు. గణపతి దాదాపు 60 టన్నుల బరువుంటాడు. 26 టైర్లతో ఉన్న ఈ వాహనం 75 అడుగుల పొడవు, 12 అడుగుల వెడల్పుతో ఉంది.

# మహా నిమజ్జనం.. సర్వం సిద్ధం

**- ఆయా కేంద్రాల వద్ద పూర్తయిన ఏర్పాట్లు**
**- ట్యాంక్‌బండ్‌పై అందుబాటులోకి క్రేన్లు**
**- సాగర తీరంలో 30 వరకు ఏర్పాటు**
**- ఆపరేషన్ ఖైరతాబాద్ మహా గణపతి..**
**- మధ్యాహ్నం 1.30కు పూర్తయ్యేలా ప్లాన్**
**- 30 వేల మంది సిబ్బందితో బందోబస్తు**
**- రేపు, ఎల్లుండి మద్యం విక్రయాలు బంద్**



హైదరాబాద్ సిటీ: సెప్టెంబర్ 5 (సందేశం టైమ్స్): మహా నిమజ్జనం. హుస్సేన్‌సాగర్‌తో పాటు ఇతర చోట్ల వినాయక విగ్రహాల నిమజ్జనానికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. సాగర తీరంలోని ఎన్‌టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా, సంజీవయ్య పార్కు వైపు ఇప్పటికే క్రేన్లు అందుబాటులో ఉన్నాయి. ట్యాంక్‌బండ్‌పై పది క్రేన్లు ఏర్పాటు చేశారు. నిమజ్జన ఏర్పాట్లపై భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి, భజరంగ్‌దళ్, వీహెచ్‌పీ తదితర సంస్థలు అసంతృప్తి వ్యక్తం చేసిన మర్నాడే ప్రభుత్వ విభాగాలు రంగంలోకి దిగాయి. క్రేన్లు, కంట్రోల్ రూమ్‌లు, మెడికల్ క్యాంపులు, మొబైల్ టాయిలెట్లు, తదితర సదుపాయాలు ఏర్పాటు చేశాయి. సరూర్‌నగర్, ఐడీఎల్, సఫిల్‌గూడ, సున్నం చెరువుతోపాటు 20 ప్రాంతాల్లో భారీ విగ్రహాల నిమజ్జనం జరగనుంది. మొత్తంగా 134 మొబైల్, 259 స్టాటిక్‌తో కలిపి 403 క్రేన్లు ఏర్పాటు చేశారు. ఇందులో సాగర తీరం చుట్టూ 30 వరకు క్రేన్లు ఉన్నాయని ఓ అధికారి చెప్పారు. ఇప్పటికే 1.25 లక్షల విగ్రహాలు (చిన్నవి, పెద్దవి) నిమజ్జనమైనట్టు జీహెచ్ఎంసీ పేర్కొంది.బాలాపూర్(నుంచి హుస్సేన్‌సాగర్ వరకు 19 కి.మీల ప్రధాన మార్గంతో పాటు.. గ్రేటర్ వ్యాప్తంగా 303 కి.మీల మేర శోభాయాత్ర జరగనుంది. ఈ మార్గాల్లో ఇప్పటికే 11,442 గుంతలు పూడ్చామని బల్దియా ప్రకటించింది. పారిశుధ్య నిర్వహణ కోసం 160 గణేశ్ యాక్షన్ టీంలు అందుబాటులో ఉండనున్నాయి. 14,486 మంది పారిశుధ్య కార్మికులు నిమజ్జనం రోజున విధుల్లో ఉంటారు. శోభాయాత్ర మార్గాల్లో అదనపు విద్యుద్దీపాలు ఏర్పాటు చేశారు. సాగర్‌లో తొమ్మిది బోట్లు, ఇతర ప్రాంతాల్లోనూ బోట్లతోపాటు గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంటారు.ఖైరతాబాద్‌లోని విశ్వశాంతి మహాశక్తి గణపతి నిమజ్జనంపై ప్రభుత్వ విభాగాలు ప్రత్యేక దృష్టి సారించాయి. నిమజ్జన ఘట్టంలో కీలకమైన ఈ ఏకదంతున్ని గంగ ఒడికి తరలించేందుకు కొన్నేళ్లుగా ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో రేపు కూడా మధ్యాహ్న 1.30 గంటల వరకు మహా గణపతి నిమజ్జనం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దాంతోపాటు బాలాపూర్ గణపతి కూడా సాయంత్రం లోపు సాగర తీరానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నట్టు పోలీసులు తెలిపారు.

# తెలంగాణలో కాల్పుల విరమణ ప్రకటించాలి

**మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి**
**పూర్వ విప్లవ విద్యార్థి వేదిక ప్రతినిధులు**



హైదరాబాద్ సిటీసెప్టెంబర్ 5 (సందేశం టైమ్స్): తెలంగాణలో కాల్పుల విరమణ ప్రకటించి, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని కోరుతూ 7,500 మంది సంతకాలతో ప్రభుత్వాన్ని అభ్యర్థించినట్లు పూర్వ విప్లవ విద్యార్థి వేదిక ప్రతినిధులు వెల్లడించారు. అందులో ప్రకాశ్‌రాజ్, వేణు ఉడుగుల, తమ్మారెడ్డి భరద్వాజ, ఉమామహేశ్వరరావు తదితర సినీ ప్రముఖులతో పాటు ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ప్రొ.ఘంటా చక్రపాణి, మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, కవి కె. శివారెడ్డి లాంటి సామాజిక, రాజకీయ, సాహిత్య రంగాలకు చెందిన వారెంతోమంది ఉన్నారని తెలిపారు. పూర్వ విప్లవ విద్యార్థి వేదిక సభ్యులు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం కాల్పుల విరమణను అధికారికంగా ప్రకటించాలని కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ప్రముఖ సామాజిక వేత్త ఆచార్య హరగోపాల్ కోరారు.

# లైంగికదాడి కేసుల్లో నిందితులకు భారీ శిక్షలు



**పోక్సో చట్టం కింద 22 ఏళ్లకు పైగా జైలు**
**వేర్వేరు కేసుల్లో తీర్పు వెల్లడించిన**
**నల్లగొండ, పెద్దపల్లి, మేడ్చల్ కోర్టులు**

సెప్టెంబర్ 5 (సందేశం టైమ్స్): బాలికలపై లైంగిక దాడులకు పాల్పడిన వారికి తెలంగాణలోని పలు కోర్టులు భారీశిక్షలను విధించాయి. వేర్వేరు కోర్టుల్లో నలుగురికి 20 ఏళ్లకు పైగా శిక్షలు వేశాయి. నల్లగొండ జిల్లా చండూరు మండలానికి చెందిన తిప్పర్తి యాదయ్య 2016లో ఓ బాలిక ఇంట్లోకి బలవంతంగా ప్రవేశించి మారణాయుధాలతో బెదిరించి లైంగికదాడికి పాల్పడ్డాడు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన చండూరు పోలీసులు సరైన ఆధారాలతో చార్జిషీట్ దాఖలు చేసి కోర్టులో నిరూపించారు. దీంతో యాదయ్యకు 20 ఏళ్ల జైలు, ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించిన నేరం కింద ఏడాది జైలు, ఆమెపై నేరపూరితమైన బెదిరింపులకు పాల్పడిందుకు మరో ఏడాది జైలు శిక్ష విధిస్తూ.. ఎస్సీ, ఎస్టీ, పోక్సో కేసుల ఫాస్ట్‌ట్రాక్ కోర్టు నల్లగొండ జిల్లా అదనపు జడ్జి ఎన్. రోజారమణి తీర్పు ప్రకటించారు. నిందితుడికి రూ.35 వేల జరిమానాతో పాటు, బాధితురాలి బాధకు పరిహారంగా రూ.10లక్షలు చెల్లించాలని ఆదేశించారు.నల్లగొండ జిల్లా దేవరకొండ ఓ గ్రామానికి చెందిన బాలికపై 2018లో ఎం.భాస్కరాచారి అనే లారీక్లీనర్ మద్యం మత్తులో లైంగికదాడి చేశాడు. నిందితుడిపై పోక్సో చట్టం కింద నేరం నిరూపితమవడంతో 20ఏళ్ల కఠిన జైలు శిక్ష, 25వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి రోజారమణి తీర్పు వెల్లడించారు. బాధితురాలికి 10లక్షలు పరిహారంగా చెల్లించాలని ఆదేశించారు.పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని ఓ గ్రామంలో ఇంటి సమీపంలో ఆడుకుంటున్న బాలికపై శీలారపు రమేష్ వ్యక్తి అతడి ఇంట్లోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడి పరారయ్యాడు. నిందితుడిపె పోలీసులు పోక్సో కేసు పెట్టారు. పెద్దపల్లి ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక కోర్టులో నిందితుడిపై నేరం రుజువు కావడంతో జడ్జి కె.సునీత ముద్దాయికి జీవితకాలం కఠిన కారాగార శిక్షతో పాటు రూ.21వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. బాధితురాలికి 5 లక్షలు పరిహారంగా చెల్లించాలని జిల్లా లీగల్ సెల్ అథారిటీకి సిఫారసు చేశారు.

# బంగాళాఖాతంలో బలహీనపడిన అల్పపీడనం.. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్



హైదరాబాద్:సెప్టెంబర్ 5 (సందేశం టైమ్స్): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలహీనపడటంతో సముద్ర పక్కనున్న రాష్ట్రాల్లో వాతావరణ సానుకూల పరిస్థితులు మారుతున్నాయి. సముద్రమట్టం నుండి సుమారు 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న రుతుపవన ద్రోణి ప్రభావంతో తెలంగాణలో పలు జిల్లాలకు అధికారులు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. వాతావరణ శాఖ ప్రకటన ప్రకారం, ఈ ద్రోణి ప్రభావం వల్ల తెలంగాణలోని పలు జిల్లాల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. పలు ప్రాంతాల్లో గాలులు వేగం గంటకు 40-60 కిలోమీటర్ల వరకు ఉండవచ్చని, అలాగే వానలు మోస్తరు స్థాయిలో పడే అవకాశం ఉందని వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు ఆంధ్రప్రదేశ్‌లో కూడా పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రభావిత ప్రాంతాల్లో మత్స్యకారులు సముద్రానికి వెళ్ళకూడదని అధికారులు హెచ్చరిస్తున్నారు. తీర ప్రాంతాలపైన గంటకు 40-60 కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని చెబుతున్నారు.




# క్రీడావార్తలు




## విజయంతో ఆరంభించాలని..




### థాయ్‌లాండ్‌తో భారత్ తొలిమ్యాచ్
### నేటి నుంచి మహిళల ఆసియా కప్ హాకీ

హాంగ్‌ఝౌ (చైనా): ఇటీవలి కాలంలో ఓటములతో డీలాపడ్డ భారత మహిళల హాకీ జట్టు శుక్రవారం నుంచి జరిగే ఆసియా కప్‌ను విజయంతో ఆరంభించాలనుకొంటోంది. పూల్-బిలో థాయ్‌లాండ్‌తో జరిగే తమ తొలి మ్యాచ్‌లో వరల్డ్ నెం:9 భారత్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. జపాన్, సింగపూర్ కూడా ఇదే గ్రూప్‌లో ఉన్నాయి. పూల్-ఎలో చైనా, కొరియా, మలేసియా, చైనీస్ తైపీ జట్లున్నాయి. ఈ నెల 14న ఫైనల్ జరుగుతుంది. వచ్చే ఏడాది బెల్జియంలో జరిగే వరల్డ్ కప్‌నకు క్వాలిఫయింగ్ టోర్నీ కావడంతో ప్రతి జట్టుకూ ఇది కీలకంగా మారింది. వెటరన్ గోల్ కీపర్ సవిత, ఏస్ డ్రాగ్ ఫ్లికర్ దీపిక గాయాలతో టోర్నీకి దూరం కావడం భారత్‌కు దెబ్బగానే పరిగణించాలి. వీరి గైర్హాజరీలో కెప్టెన్ సలీమా టెటే, నవ్‌నీత్ కౌర్, ఉదిత, షర్మిలా దేవి, లాల్ రిమ్సియామి జట్టు బాధ్యత తీసుకోవాల్సి ఉంది. భారత జట్టు 2004, 2017లో ఆసియా కప్ విజేతగా నిలిచింది.

## భారత్ జోరు మలేసియాపై గెలుపు

రాజ్‌గిర్ (బిహార్): ఆసియా కప్ హాకీ టోర్నమెంట్‌లో భారత జట్టు జోరు కొనసాగిస్తోంది. అపజయమెరుగని రికార్డును నిలబెట్టుకుంది. సూపర్-4లో తొలి విజయం అందుకుంది. గురువారం జరిగిన మ్యాచ్‌లో 4-1తో మలేసియాను చిత్తు చేసింది. మన్‌ప్రీత్ సింగ్ (17), సుఖ్‌జీత్ సింగ్ (19), శీలానంద్ లక్రా (24), వివేక్ సాగర్ ప్రసాద్ (38) భారత్ తరపున గోల్స్ చేశారు. మలేసియాకు ఏకైక గోల్‌ను హసన్ షఫీక్ (1) అందించాడు. బుధవారం జరిగిన సూపర్-4 తొలి మ్యాచ్‌లో కొరియాతో మనోళ్లు డ్రా చేసుకున్న సంగతి తెలిసిందే. రెండో మ్యాచ్ గెలుపుతో లభించిన రెండు పాయింట్లతో కలిపి..మొత్తం మూడు పాయింట్లతో సూపర్-4 పట్టికలో భారత్ అగ్రస్థానంలో నిలిచింది. శనివారం జరిగే ఆఖరి పోరులో చైనాతో భారత్ తలపడనుంది. ఆ మ్యాచ్‌ను డ్రా చేసుకుంటే




మనోళ్లకు ఫైనల్ బెర్త్ ఖాయమవుతుంది. ఇక..గురువారం జరిగిన మరో సూపర్-4 మ్యాచ్‌లో చైనా 3-0తో డిఫెండింగ్ చాంపియన్ కొరియాకు షాకిచ్చింది.

## స్వియటెక్‌కు షాక్ బదులు తీర్చుకొన్న
## అమందా ఫ సెమీసకు ఒసాక, సినర్, ఫెలిక్స్




న్యూయార్క్: యూఎస్ ఓపెన్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగిన పోలెండ్ భామ ఇగా స్వియటెక్‌కు అనూహ్య పరాజయం ఎదురైంది. వరుస విజయాలతో జోరుమీదున్న రెండో సీడ్ స్వియటెక్‌కు క్వార్టర్స్‌లో లోకల్ స్టార్ అమందా అనిసిమోవా ఝలక్ ఇచ్చింది. కాగా, పనైపోయిందనుకొన్న మాజీ చాంపియన్ నవోమి ఒసాక మరో సంచలన విజయంతో సెమీసకు దూసుకెళ్లింది. పురుషుల డిఫెండింగ్ చాంప్ యానిక్ సినర్ కూడా ఫైనల్-4లోకి అడుగుపెట్టాడు. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో ఎనిమిదో సీడ్ అనిసిమోవా 6-4, 6-3తో స్వియటెక్‌ను వరుస సెట్లలో ఓడించింది. ఈ క్రమంలో వింబుల్డన్ ఫైనల్లో తనను చిత్తుగా ఓడించిన పోలెండ్ బ్యూటీపై అనిసిమోవా గట్టిగా బదులు తీర్చుకొంది. మూడో సీడ్ కొకొ గాఫ్‌ను ఓడించిన జపాన్ ప్లేయర్ ఒసాక అదే జోరును కొనసాగించింది. 23వ సీడ్ ఒసాక 6-4, 7-6(3)తో 11వ సీడ్ కరోలినా ముచోవా (చెక్)పై గెలిచింది. శుక్రవారం జరిగే సెమీఫైనల్స్‌లో టాప్ సీడ్ సబలెంకాతో జెస్సికా పెగుల, అనిసిమోవాతో ఒసాక తలపడనున్నారు.%సినర్ అలవోకగా..: డిఫెండింగ్ చాంప్ సినర్ అలవోక విజయంతో ముందంజ వేశాడు. ఇద్దరు ఇటలీ ఆటగాళ్ల మధ్య జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్స్‌లో సినర్ 6-1, 6-4, 6-2తో 10వ సీడ్ లొరెంజో ముసెట్టిపై వరుస సెట్లలో నెగ్గాడు. మరో మ్యాచ్‌లో 25వ సీడ్ ఫెలిక్స్ అగర్ అలియస్సిమి (స్పెయిన్) 4-6, 7-6(7), 7-5, 7-6(4)తో 8వ సీడ్ అలెక్స్ డి మినార్ (ఆస్ట్రేలియా)పై పోరాడి గెలిచి కెరీర్‌లో రెండోసారి గ్రాండ్‌స్లామ్ సెమీసకు చేరుకొన్నాడు. శనివారం జరిగే సెమీఫైనల్స్‌లో అల్కారజ్‌తో జొకోవిచ్, సినర్‌తో ఫెలిక్స్ అమీతుమీ తేల్చుకోనున్నారు.

## తెలుగు టైటాన్స్ తొలి గెలుపు



ప్రొ కబడ్డీ లీగ్-12లో ఆతిథ్య తెలుగు టైటాన్స్‌కు తొలి విజయం దక్కింది. ఇక్కడి పోర్టు రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో గురువారం జరిగిన మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ 37-32 స్కోరుతో జైపూర్ పింక్ పాంథర్స్‌ను ఓడించింది. తొలి రెండు మ్యాచ్‌ల ఓటమితో పాఠాలు నేర్చుకున్న టైటాన్స్.. ఈ మ్యాచ్‌లో వ్యూహాత్మకంగా ఆడింది. ఆట ప్రారంభం నుంచే టైటాన్స్ ఆటగాళ్లు ఆధిపత్యం ప్రదర్శించారు. దీంతో ప్రథమార్ధం 16-09 స్కోరుతో ముగిసింది. ద్వితీయార్ధంలో ఒక్కసారిగా పుంజుకున్న పాంథర్స్ వరుస పాయింట్లు రాబట్టి టైటాన్స్‌ను ఆలౌట్ చేసే ప్రయత్నం చేసింది. చివరి నిమిషాల్లో టైటాన్స్ సూపర్ రైడ్స్‌తో పాయింట్లు రాబట్టి సురక్షిత స్థాయికి చేరింది. టైటాన్స్‌లో కెప్టెన్ విజయ్, భరత్ చెరో 8 పాయింట్లు...చేతన్, అజిత్ పవార్ చెరో ఐదు పాయింట్లు రాబట్టి విజయంలో కీలకపాత్ర వహించారు. పింక్ పాంథర్స్ జట్టులో రైడర్ నితిన్ కుమార్ అత్యధికంగా 13 పాయింట్లు సాధించాడు.

## రుతురాజ్ భారీ శతకం



బెంగళూరు: రుతురాజ్ గైక్వాడ్ (184) శతక సహాయంతో వెస్ట్ జోన్ భారీ స్కోరు దిశగా సాగుతోంది. దులీప్ ట్రోఫీలో భాగంగా సెంట్రల్ జోన్‌తో జరుగుతున్న ఈ సెమీసలో.. తొలి రోజు ఆట ముగిసే సమయానికి వెస్ట్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 363/6 స్కోరుతో నిలిచింది. నార్త్ జోన్‌తో జరుగుతున్న మరో సెమీసలో సౌత్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 297/3 స్కోరు సాధించింది. ఓపెనర్ ఎన్.జగదీశన్ (148 బ్యాటింగ్) అజేయ శతకంతో నిలిచాడు.

## ధవన్‌ను విచారించిన ఈడీ



న్యూఢిల్లీ: బెట్టింగ్ యాప్ ను ప్రమోట్ చేసినందుకు భారత క్రికెట్ జట్టు మాజీ ఓపెనర్ శిఖర్ ధవన్ చిక్కుల్లో పడ్డాడు. గురువారం అతడిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) 8 గంటల పాటు విచారించింది. గతం లో ధవన్ 1గీ ఆఉఖీఅనే యాప్‌కు ప్రచారం చేశాడు. దీనికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణకు రావాలని ఇప్పటికే ఈ మాజీ ఆటగాడికి నోటీసులు పంపారు.

## క్రికెట్‌కు అమిత్ మిశ్రా గుడ్‌బై

న్యూఢిల్లీ: భారత వెటరన్ స్పిన్నర్ అమిత్ మిశ్రా (42) క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. 25 ఏళ్ల కెరీర్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు మిశ్రా గురువారం సోషల్ మీడియాలో తెలిపాడు. హరియాణాకు చెందిన మిశ్రా చివరిసారిగా 2017లో బెంగళూరులో ఇంగ్లండ్‌తో టీ20 మ్యాచ్ ఆడాడు. 2024దాకా ఐపీఎల్‌లో ఆడిన మిశ్రా ఇకపై అన్ని ఫార్మాట్‌లకు గుడ్‌బై చెబుతున్నట్లు తెలిపాడు. 2003లో ఢాకాలో సౌతాఫ్రికాతో మ్యాచ్‌లో మిశ్రా వన్డేల్లో అరంగేట్రం చేశాడు. 2008లో ఆస్ట్రేలియాతో ఆడిన తన తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లతో సత్తాచాటాడు.



2010లో జింబాబ్వేతో మ్యాచ్‌తో టీ20ల్లోకి అడుగుపెట్టాడు. భారత్ తరఫున 22 టెస్టులు, 36 వన్డేలు, 10 టీ20లలో ప్రాతినిధ్యం వహించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 156, ఐపీఎల్‌లో 166 వికెట్లు సాధించాడు.

## అలా జరిగితే నాకు మరణమే.. ఆ మ్యాచ్ కోసం
## అన్ని రూల్స్‌నూ బ్రేక్ చేశాం..




ఇండియన్ ప్రీమియర్ లీగ్ వెనుకున్న మాస్టర్ మైండ్ లలిత్ మోదీ క్రికెట్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన లీగ్‌ను ప్రారంభించి, దానిని విజయవంతం చేయడం వెనుక లలిత్ మోదీ కీలక పాత్ర పోషించారు. అయితే ఆయన మనీలాండరింగ్ ఆరోపణలను ఎదుర్కొంటూ చాలా కాలం నుంచి లండన్‌లోనే నివసిస్తున్నారు. చాలా కాలం సైలెంట్‌గా ఉన్న లలిత్ మోదీ ఇటీవల సోషల్ మీడియాలో యాక్టివ్ అయ్యారు. ఇటీవల హర్భజన్-శ్రీశాంత్ చెంపదెబ్బ ఎపిసోడ్ గురించి వెల్లడించి సంచలనం సృష్టించారు ఐపీఎల్ ప్రారంభమైన 2008 సీజన్ తొలి మ్యాచ్ గురించి లలిత్ మోదీ తాజాగా మాట్లాడారు. 'తొలి మ్యాచ్ పైనే ఐపీఎల్ భవితవ్యం ఆధారపడి ఉంటుందని అర్థమైంది. ఆ మ్యాచ్ విజయవంతం కాకపోతే నేను మరణించినట్టే అని భావించా. ఆ మ్యాచ్‌ను విజయవంతం చేయడం కోసం ఎన్నో రూల్స్‌ను బ్రేక్ చేశా. ఆ సీజన్ బ్రాడ్‌కాస్టింగ్ కోసం సోనీతో ఒప్పందం కుదుర్చుకున్నాం. అయితే సోనీకి దేశవ్యాప్తంగా నెట్‌వర్క్ లేదు. కానీ, తొలి మ్యాచ్‌ను ప్రతి ఒక్కరూ చూడాలని నేను భావించాన'ని లలిత్ తెలిపారు 'తొలి మ్యాచ్ ()ను బ్రాడ్‌కాస్టర్లు, న్యూస్ ఛానెళ్లు.. ఇలా అందరికీ లైవ్ ఇచ్చాం. అప్పుడు సోనీ మా మీద దావా వేస్తానంది. 'నా మీద మీరు దావా తరువాత వేద్దురు గానీ, ముందు లైవ్ స్టార్ట్ చేయండి' అని చెప్పి వచ్చేశా. తొలి మ్యాచ్ ఎంత మందికి రీచ్ అయితే ఐపీఎల్ భవిష్యత్తు అంత ఘనంగా ఉంటుందనుకున్నా.

# బిజినెస్



## వరుస వివాదాల్లో రిలయన్స్ అధినేత.. సీబీఐ కేసు..




బిజినెస్ డెస్క్: రిలయన్స్ గ్రూప్ అధినేత అనిల్ అంబానీ మరో వివాదంలో చిక్కుకున్నారు. ఎస్‌బీఐ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్()తోపాటు ఆ కంపెనీ డైరెక్టర్ అనిల్ అంబానీపై 'ది సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్' (సీబీఐ) దర్యాప్తునకు సిద్ధమైంది. ఆగస్టు 21వ తేదీన సీబీఐని ముంబై ఎస్‌బీఐ బ్యాంకు ఆశ్రయించింది. ముంబైకి చెందిన రిలయన్స్ కమ్యూనికేషన్ లిమిటెడ్, దాని డైరెక్టర్ అనిల్ అంబానీ తప్పుడు అకౌంట్స్ చూపించి, మోసపూరితంగా రూ.2,219 కోట్లు లోన్ పొందినట్లు ఫిర్యాదు చేసింది.ఎస్‌బీఐ నుంచి రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు ఇంటర్ కంపెనీ లోన్ లావాదేవీలు జరిగాయని తెలిపింది. కొందరు ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఇతర వ్యక్తులు కూడా మోసంలో భాగం అయినట్లు వెల్లడించింది. బ్యాంకును మోసం చేసి రూ.2929.05 కోట్ల నష్టం వచ్చేలా చేశారని పేర్కొంది. ఎస్‌బీఐ ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో క్రిమినల్ కాన్స్పిరసీ, చీటింగ్, క్రిమినల్ బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్, క్రిమినల్ మిస్ కండక్ట్ అండర్ ది ప్రివిషన్స్ ఆఫ్ ఇండియన్ పీనల్ కోడ్, ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ కింద సీబీఐ క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తునకు సిద్ధమైంది.ఎస్‌బీఐ పెట్టిన కేసుపై అనిల్ అంబానీ ప్రతినిధి స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. 'ఎస్‌బీఐ దాదాపు పదేళ్ల క్రితం ఆ కేసు పెట్టింది. ఆ సమయంలో అనిల్ అంబానీ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నారు. ప్రతీ రోజూ కంపెనీలో జరిగే పనులతో ఆయనకు ఎలాంటి సంబంధం లేదు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే.. ఎస్‌బీఐ ఐదుగురు నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లపై కేసును ఉపసంహరించుకుంది. ప్రస్తుతం రిలయన్స్ కమ్యూనికేషన్స్ ఎస్‌బీఐ ఆధ్వర్యంలోని కమిటీ ఆఫ్ క్రెడిట్స్ పర్యవేక్షణలో నడుస్తోంది. అనిల్ అంబానీ తనపై వస్తున్న ఆరోపణల్ని తీవ్రంగా ఖండిస్తున్నారు' అని పేర్కొన్నారు.

## తగ్గిన ధరలు

బిజినెస్ డెస్క్: బంగారం కేవలం అలంకరణ వస్తువుగా మాత్రమే కాకుండా.. పెట్టుబడి మార్గంగానూ మారింది. ఆదాయం ఎక్కువగా ఉన్న వారు బంగారం వైపే మొగ్గుచూపుతున్నారు. అంతర్జాతీయంగా స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,06,860 దగ్గర ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.97,650 దగ్గర అమ్ముడయ్యింది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర రూ.80,140 దగ్గర ట్రేడ్ అయింది.



చోటుచేసుకుంటున్న పరిణామాలతో బంగారం ధరలు గత కొద్దిరోజుల నుంచి పెరుగుతూ వచ్చాయి. అయితే, శుక్రవారం మాత్రం పసిడి ప్రియులకు ఊరట లభించింది. 24, 22, 18 క్యారెట్ల బంగారం ధరలు తగ్గాయి.గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం.. నిన్న(గురువారం) హైదరాబాద్ మహా నగరంలో 10 గ్రాముల ఈ రోజు 18, 22, 24 క్యారెట్ల బంగారంపై రూ.10లు తగ్గింది. 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,06,850 దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.97,640 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర రూ.80,130 దగ్గర ట్రేడ్ అవుతోంది.

## వెండి ఆభరణాలకు హాల్‌మార్కింగ్



వెండి ఆభరణాలు, వస్తువులకు హాల్‌మార్కింగ్‌ను ప్రవేశపెట్టినట్లు కేంద్ర ప్రభుత్వం గురువారం వెల్లడించింది. ఈ నెల 1 నుంచే ఇది అమలులోకి వస్తుందని, ప్రస్తుతానికిది స్వచ్ఛందమని స్పష్టం చేసింది. వెండి నగలు లేదా వస్తువుల్లో లోహ స్వచ్ఛత నిర్ధారణకు ఈ డిజిటల్ గుర్తింపు విధానం దోహదపడనుంది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) తన హాల్‌మార్కింగ్ ప్రమాణాలను సవరించింది. గత వెర్షన్ ఐఎస్ 2112:2014ను ఐఎస్ 2112:2025తో భర్తీ చేసింది. ఈ సవరణ ద్వారా ప్రస్తుత బంగారం హాల్‌మార్కింగ్ వ్యవస్థకు అనుసంధానిస్తూ వెండి ఆభరణాలు, వస్తువులకు సైతం హాల్‌మార్కింగ్ విశిష్ట గుర్తింపు (హెచ్‌యూఐడీ) ఆధారిత హాల్‌మార్కింగ్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ కొత్త వ్యవస్థ ద్వారా 2025 సెప్టెంబరు 1 నుంచి వినియోగదారులు హాల్‌మార్కింగ్ చేసిన వెండి ఆభరణం లేదా వస్తువు టైపు, లోహం స్వచ్ఛత, హాల్‌మార్కింగ్ తేదీ, టెస్టింగ్ సెంటర్ వివరాలతో పాటు దాన్ని హాల్‌మార్కింగ్ చేయించిన జువెలర్ రిజిస్ట్రేషన్ నంబరును తెలుసుకోగలుగుతారు. బీఐఎస్ కేర్ మొబైల్ యాప్ ద్వారా ఈ సమాచారాన్ని పొందవచ్చు. మరిన్ని వివరాలు..సవరించిన ప్రమాణాల ద్వారా బీఐఎస్ ఏడు లోహ స్వచ్ఛత గ్రేడ్‌లను (800, 835, 925, 958, 970, 990, 999) ప్రవేశపెట్టింది. అందులో 958, 999 గ్రేడ్‌లు కొత్తగా ప్రవేశపెట్టినవి.వెండి హాల్‌మార్కింగ్‌లో మొత్తం మూడు భాగాలుంటాయి. ఒకటి సిల్వర్ అనే పదంతో కూడిన బీఐఎస్ స్టాండర్డ్ మార్క్, రెండోది లోహ స్వచ్ఛత గ్రేడ్, మూడోది హెచ్‌యూఐడీ కోడ్.వెండి ఆభరణాల టెస్టింగ్ కోసం దేశంలోని 87 జిల్లాల్లో బీఐఎస్ గుర్తింపు పొందిన 230 పరీక్ష, హాల్‌మార్కింగ్ కేంద్రాలు ఉన్నాయి.గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో 32 లక్షలకు పైగా వెండి ఆభరణాల కు హాల్‌మార్కింగ్ చేసారు.ఎనిమిది రోజుల గోల్డ్ ర్యాలీకి తెరపడింది. ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1,000 తగ్గి రూ.1,06,070కి దిగివచ్చింది. బులియన్ ట్రేడర్లు లాభాల స్వీకరించడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్లో బలహీన ట్రెండ్ ఇందుకు కారణం.

## ఆరంభ ఉత్సాహం ఆవిరి



ముంబై: జీఎస్టీ రేట్ల తగ్గింపుతో స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు గురువారం ట్రేడింగ్ ఆరంభంలో భారీగా పుంజుకున్నాయి. సెన్సెక్స్ 888.96 పాయింట్ల లాభంతో 81,456.67 ట్రేడింగ్ ప్రారంభించింది. సూచీకిదే ఇంట్రాడే గరిష్ఠ స్థాయి కూడా. జీఎసటీ తగ్గింపుతో అధికంగా లబ్దిపొందనున్న ఆటోమొబైల్, ఎఫ్ఎంసీజీ, సిమెంట్, ఇన్సూరెన్స్ రంగాల షేర్లలో ఇన్వెస్టర్లు భారీగా కొనుగోళ్లు జరపడం ఇందుకు దోహదపడింది. అయితే, ఆరంభంలోని ఉత్సాహం క్రమంగా నీరుగారుతూ వచ్చింది. మార్కెట్ దిగ్గజాలైన రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్ సహా ఇతర రంగాల షేర్లలోనూ లాభాల స్వీకరణ కారణంగా క్రమంగా తగ్గుతూ వచ్చిన సూచీలు చివరికి స్వల్ప లాభాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. సెన్సెక్స్ కేవలం 150.30 పాయింట్ల వృద్ధితో 80,718.01 వద్ద ముగిసింది. ఇంట్రాడే గరిష్ఠ స్థాయితో పోలిస్తే, సూచీ 738 పాయింట్లు తగ్గింది. మరోవైపు ఆరంభంలో 25,000 స్థాయికి చేరువైన నిఫ్టీ.. చివరికి 19.25 పాయింట్ల లాభంతో 24,734.30 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 11 మాత్రమే రాణించాయి.

## పెరిగితేఫెడ్‌పై ట్రంప్ పెత్తనం పెరిగితే 5,000 డాలర్లకు ఔన్స్ బంగారం

అంతర్జాతీయ మార్కెట్లో బంగారం, వెండి ధరలు వేగంగా పరుగు తీస్తున్నాయి. న్యూయార్క్ కమోడిటీ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) పసిడి తొలిసారిగా 3,600 డాలర్లు అధిగమించింది. బుధవారం ట్రేడింగ్‌లో 3,638 డాలర్ల స్థాయి వద్ద సరికొత్త ఆల్‌టైం రికార్డు స్థాయిని నమోదు చేసింది. సిల్వర్ సైతం 41 డాలర్ల ఎగువకు చేరింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలహీనపడుతుండటం, ఆ దేశ సెంట్రల్ బ్యాంకైన ఫెడరల్ రిజర్వ్ ఈ నెలలో నిర్వహించనున్న పరపతి సమీక్షలో ప్రామాణిక వడ్డీ రేట్లను మరో 0.25 శాతం తగ్గించవచ్చన్న అంచనాలు విలువైన లోహాలకు డిమాండ్ పెంచుతున్నాయి. అలాగే, ఫెడ్ రిజర్వ్ స్వయంప్రతిపత్తికి విఘాతం కలిగించేలా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



అనుసరిస్తున్న విధానాలు బులియన్ ర్యాలీకి మరో ప్రధాన కారణమని విశ్లేషకులు పేర్కొన్నారు. అంతర్జాతీయ భౌగోళిక, రాజకీయ అనిశ్చితులు, ట్రంప్ టారిఫలు, ఫెడ్ రేట్ల కోతలతో ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఔన్స్ బంగారం రేటు 35 శాతం పెరిగింది. ఫెడ్‌పై ట్రంప్ పెత్తనం బంగారం ధరలను మున్ముందు మరింత ఎగదోయవచ్చని బులియన్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఫెడ్ స్వయంప్రతిపత్తికి ప్రమాదం ఏర్పడితే, వచ్చే ఏడాది ప్రథమార్థం చివరినాటికి ఔన్స్ గోల్డ్ 4,000 డాలర్ల నుంచి 5,000 డాలర్ల వరకు ఎగబాకే అవకాశాలున్నాయని అంతర్జాతీయ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ దిగ్గజం గోల్డ్‌మన్ శాక్స్ తాజా నివేదికలో అంచనా వేసింది. ఎందుకంటే, ఆర్థిక వృద్ధికి దోహదపడేలా వడ్డీ రేట్లను తగ్గించాలని ఫెడ్ రిజర్వ్‌పై ట్రంప్ ఒత్తిడి తెస్తున్నారు. తన డిమాండ్‌ను ఖాతరు చేయకపోవడంతో ఫెడ్ చైర్మన్ జెరోమ్ పావెల్‌పైను పదవి నుంచి తొలగించేస్తానని బెదిరించాడు కూడా. ఈ మధ్యనే ఫెడ్ గవర్నర్ లీసా కుక్‌ను తొలగించేందుకు ట్రంప్ చేసిన ప్రయత్నం అమెరికా సెంట్రల్ బ్యాంక్ స్వయం ప్రతిపత్తిని మరింత ప్రమాదంలోకి నెట్టింది.ఫెడ్‌పై ప్రభుత్వ పెత్తనం పెరిగితే, ఒత్తిడి చేసినప్పుడల్లా వడ్డీ రేట్లు తగ్గించాల్సిన పరిస్థితి వస్తుందని..

## ఈ ఏడాది అమ్మకాల్లో 7 శాతం వృద్ధి




న్యూఢిల్లీ: జీఎస్టీ రేట్ల హేతుబద్దీకరణతో దేశంలో కార్ల మార్కెట్ వృద్ధి రేటు మళ్లీ గాడిలో పడుతుందని ఆటోమొబైల్ పరిశ్రమ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అమ్మకాల వృద్ధి రేటు గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 1 నుంచి 2 శాతానికి మించి ఉండకపోవచ్చని నిన్న మొన్నటి వరకు పరిశ్రమ వర్గాలు అంచనా వేశాయి. జీఎసటీ మండలి తాజా నిర్ణయంతో ఎంట్రీ లెవల్ కార్లపై జీఎసటీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గనుంది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో పరిశ్రమ అమ్మకాల వృద్ధి రేటు 7 శాతం వరకు ఉండే అవకాశం ఉందని మారుతి సుజుకీ ఇండియా (ఎంఎసఐ) చైర్మన్ ఆర్‌సీ భార్గవ చెప్పారు. పండగల సీజన్ నుంచే ఈ తగ్గింపు అమల్లోకి రావడం మరింత శుభ పరిణామమన్నారు. ఈ నిర్ణయంతో దేశంలో ఎంట్రీ లెవల్ కార్ల ధరలూ 8.5 నుంచి 9 శాతం (రూ.45,000 నుంచి రూ.50,000) తగ్గి వాటి అమ్మకాలూ మరింత పుంజుకునే అవకాశం ఉందన్నారు. కొన్ని ఎంట్రీ లెవల్ మోడల్ కార్ల ధర అయితే రూ.లక్ష వరకు కూడా తగ్గే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.సిమెంట్‌పై ఉన్న 28 శాతం జీఎసటీని 18 శాతానికి తగ్గించడంపై సిమెంట్ పరిశ్రమ హర్షం వ్యక్తం చేసింది. దీనివల్ల ధరలు తగ్గి మౌలిక సదుపాయాల రంగం ఊపందుకుంటుందని సిమెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ (సీఎంఏ) తెలిపింది. దీంతో 50 కిలోల బస్తా సిమెంట్ ధర రూ.25 నుంచి రూ.30 వరకు తగ్గవచ్చని జేఎం ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషనల్ సెక్యూరిటీస్ సంస్థ అంచనా. కాగా ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో హోల్‌సేల్ మార్కెట్లో బస్తా సిమెంట్ ధర రూ.370 నుంచి రూ.385 వరకు ఉంది. జీఎస్టీ తగ్గింపుతో ఇది

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006